నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జనగామ

మంగళవారం 20 జూన్ 2023
TUESDAY, JUNE 20, 2023 | JANAGAON | పేజీలు PAGES : 12


## అటవీ విస్తీర్ణాన్ని పెంచాలి

- ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి
- పర్యావరణాన్ని పరిరక్షించాలి
- ఊరూరా హరితవనాలు ఏర్పాటు చేయాలి
- ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

7



వడ్లకొండలో మొక్క నాటి నీళ్లు పోస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

## హరితహారంలో సింగరాజుపల్లికి అవార్డు

- రాష్ట్ర స్థాయిలో ఐదో స్థానంలో నిలిచిన జీపీ
- హైదరాబాద్‌లో పురస్కారం అందించిన మంత్రులు మహమూద్‌అలీ, ఇంద్రకరణ్‌రెడ్డి

7లో



మంత్రుల నుంచి అవార్డు అందుకుంటున్న సింగరాజుపల్లి సర్పంచ్ మల్లేశ్



పాలకుర్తిలో మొక్కలు నాటుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, చిత్రంలో జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, కలెక్టర్ శివలింగయ్య

# పచ్చదనంతో పరిఢవిల్లాలి

- పల్లెలు, పట్టణాలు హరితమయం కావాలి
- ఆకుపచ్చ తెలంగాణే సీఎం కేసీఆర్ ధ్యేయం
- హరితహారాన్ని విజయవంతం చేయాలి
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- పాలకుర్తిలో ఘనంగా హరితోత్సవం
- మంత్రితో కలిసి మొక్కలు నాటిన జడ్పీ చైర్మన్ సంపత్‌రెడ్డి, కలెక్టర్ శివలింగయ్య

పర్యావరణ పరిరక్షణతోపాటు అడవుల విస్తీర్ణాన్ని పెంచడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం పాలకుర్తిలో హరితోత్సవం నిర్వహించారు. జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, కలెక్టర్ సీహెచ్ శివలింగయ్యతో కలిసి ఎర్రబెల్లి మొక్కలు నాటారు. అనంతరం జరిగిన సభలో మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ జిల్లాలోని 281 జీపీల్లో నర్సరీలు ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటి వరకు 4 కోట్ల 20 లక్షల మొక్కలు నాటామన్నారు. ప్రతిఒక్కరూ తమవంతు బాధ్యతగా మొక్కలు నాటడంతోపాటు వాటిని పరిరక్షించేందుకు పూనుకోవాలన్నారు. అనంతరం ఉత్తమ సేవలందిస్తున్న వన సేవకులు, ఉపాధి హామీ సిబ్బందికి అవార్డులను ఎర్రబెల్లి అందజేశారు.

-పాలకుర్తి రూరల్, జూన్ 19

8

నాడు పాత భవనాలు, అరకొర వసతులతో కొట్టుమిట్టాడిన సర్కారు బడులు, స్వరాష్ట్రంలో సంపూర్ణ అభివృద్ధిని సాధించాయి. విద్యా వ్యవస్థలో సీఎం కేసీఆర్ విప్లవాత్మక మార్పులు తేవడంతో నేడు ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్‌ను తలదన్నేలా మారాయి. నాడు పాఠశాలల పునఃప్రారంభ సమయంలో విద్యార్థులకు సమస్యలే స్వాగతం పలికేవి. నేడు అత్యాధునిక సౌకర్యాలు, ఆహ్లాదకర వాతావరణం కలగలిపిన పండుగ వాతావరణంలో విద్యార్థిలోకం 'బడిబాట' పడుతున్నది. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్కూళ్లన్నీ ముస్తాబయ్యాయి.

- హనుమకొండ సిటీ/నెల్లికుదురు, జూన్ 19

# సర్కారు సంకల్పం.. విద్యా వికాసం

**విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు**

- కార్పొరేట్‌ను తలదన్నేలా ప్రభుత్వ స్కూళ్లు
- 'మన ఊరు-మనబడి'తో మహర్దశ
- గుణాత్మక విద్యవైపు అడుగులు
- ఆహ్లాదం పంచుతున్న సరస్వతీ నిలయాలు
- నేడు విద్యా దినోత్సవం
- విద్యార్థులకు రాగిజావ పంపిణీకి ఏర్పాట్లు

IV





జీడికల్ ఆలయం

## ముస్తాబైన రాములోరి ఆలయం

- 21న ఆధ్యాత్మికోత్సవం
- జీడికల్ సీతారామచంద్ర ఆలయంలో వేడుకలకు అధికారులు ఏర్పాట్లు

- వివరాలు 8లో